# సత్యవాక్కు

# The Word of Truth

# మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'స త్య వా ణి' యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలుపొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్య-మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ 10/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంధాలయాన్ని తెరవండి !!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA–533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్య- నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం !!

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - **80,** కాకినాడ - **533 001**



ఎడిటర్ :
జె. సి. ఛోట్

మేనేజింగ్ ఎడిటర్ :
జాషువా గూటం



సంచిక **4** డిశంబరు **1983** సంపుటి **5**


# సంపాదకీయము

## మోసపోకుడి

## *( Be Not Deceived )*

'మోసపోకుడి' అను ఈ మాటలను క్రొత్త నిబంధన గ్రంథములో మనము తరచు చదువగలం. దీన్నిబట్టి మనము మోసపోవుట సాధ్యమేనని అర్ధమగున్నది. మనము సరియైన జాగ్రత్తలను కలిగియుంటే మోసపోనవసరం లేదని కూడా దానియర్థము. ఎవడును మోసగించబడాలని ఆశించడు. అందువలననే ప్రభువు ఈ విషయములనుగూర్చి మనలను హెచ్చరించాడు.

మోసగించబడడం అంటే ఒకనికి అబద్ధం చెప్పబడిందని, పెడత్రోవ పట్టించబడ్డాడని, అసత్యాన్ని సత్యమని అంగీకరించేలాగున చేయబడ్డాడని దాని యర్థం. లోకంలో అనేకులు ఈకోవకు చెందినవారు. వారికేమి బోధించబడిందో దానినే వారు నమ్ముతారు. గనుక సునాయాసంగా వారు నడిపించబడతారు. వారు అధికసంఖ్యాకులు గనుక దానితోనే సంతృప్తి చెందుతారు.

కొందరు పరులచే మోసగించబడతారు, గాని మరికొందరయితే తమ్మును తామే మోసగించుకొంటారు. చివరి ఫలితం ఎలాగయినా ఒకటే. అట్టివారందరు నశింతురు. వారు నశించడమేగాకుండా వా బోధవలన, మాదిరివలన ఇతరులను మోసగిస్తారు. మోసగించబడవద్దని, విశ్వాసములో యున్నామో లేదో పరీక్షించుకోవలసినదని, జాగ్రత్త కలిగియుండాలని, లేఖములను పరిశోధించాలని మొదలగు వాటినిగూర్చి దేవుని వాక్యం మనలను ఎందుకు హెచ్చరించుచున్నదో గమనిం గలము. ఈ హెచ్చరికను కొన్ని అంశాలపై కేంద్రీకరిద్దాం:

1. కాలమునుబట్టి మోసగించ బడవద్దు. కాలము వింతయైనది మనం ఎరుగకముందే అది మననుండి జారిపోతాది. రేపటికొరకు వాయిదా వేయడం చాల సులువుగాని రేపు రాకపోవచ్చును. అగ్రిప్ప రాజుకు పౌలు బోధించగా అతడేమన్నాడో తెలుసా? "నీవు సన్నింత సులభముగా క్రైస్తవుని చేయజూచుచున్నావే!" యని అన్నాడు (అపొ. కా. 26:28). అపొ. పౌలు "నీతిని గూర్చియు ఆశానిగ్రహ మును గూర్చియు, రాబోవు విమర్శను గూర్చియు ప్రసంగించుచుండగా ఫేలిక్సు మిగుల భయబడి-ఇప్పటికి వెళ్ళుము, నాకు సమయమైన నిన్ను పిలువనంపింతునని చెప్పెను" (అపొ. కా. 24:25). ఈ రెండుసందర్భా ల్లోను, అగ్రిప్పగాని ఫేలిక్సుగాని ఎన్నడు ప్రభువునకు లోబడలే పోయారు. అందువలన దేవుని కలసికొనడానికి సిద్ధపడకుండా మరణిం చారు. అదే పొరబాటును నేడు అనేకులు చేయుచున్నారు. వారు దేవుని సత్యాన్ని వినినను, వారేమి చేయాలో ఎరిగియుండినను, ఏదో ఒక నాడు ప్రభువుకు విధేయుల మవుదామని అనుకొన్నను, సమయాన్ని వారు పోనిస్తారు. వారికి తెలియకముందే కాలము గడచిపోతాది. ఎంత విచారం! ఆహా, ఇంకా చాల సమయమున్నదని యనుకొనుచు కాలాన్ని పోగొట్టుకోవద్దు. రేపేమి సంభవించునో మన మెరుగము అని యాకోబు అనుచున్నాడు (యాకోబు 4:13, 14). "ఇదిగో ఇప్పుడే

మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణదినము" అని అపో. పౌలు చెప్పుచున్నాడు (2 కొరింథీ 6:2)

"అంత్యదినములలో అపహాసకులు అపహాసించుచు వచ్చి, తమ స్వకీయ దురాశలచొప్పున నడుచుకొనుచు, ఆయన రాకడనుగూర్చిన వాగ్దానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభమున నున్నట్టే నిలిచి యున్నదే అని చెప్పుదురని మీరు తెలిసికొనవలెను. ఏలయనగా పూర్వమునుండి ఆకాశముండెననియు నీళ్ళలోనుండియు నీళ్ళవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యము వలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్ళవలన అప్పుడున్న లోకము నీటివరదలో మునిగి నశించెను. అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్నికొరకు నిలువ చేయబడినవై, అదేవాక్యము వలన భద్రము చేయబడి యున్నవి.

"ప్రియులారా, ఒక సంగతి మరచి పోకుడి. ఏలయనగా ప్రభువు దృష్టికి ఒకదినము వెయ్యి సంవత్సరముల వలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి. కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు" అని అపో. పేతురు చెప్పాడు (2 పేతురు 3 : 3-9). ఎప్పటినుండో ఈలోకము ఈలాగే యున్నది గనుక అది ఎప్పుడు ఈలాగే యుండునని వాదించు వారుందురని పేతురు చెప్పుచున్నాడు. దేవుడు దుష్టులమీదికి జలప్రళయము నెట్లు పంపించాడో వారికి గుర్తు చేయుచు, ఒకానొక దినమందు ఆయన ఈ లోకాన్ని అగ్నితో నాశనము చేయునని అతడు చెప్పాడు. ఆయన ఇంకా నాశనం చేయలేదు గనుక ఇక నాశనం చేయడని దాని యర్థంకాదు. ఎల్లప్పటినుండి

ఎల్లప్పుడు యుండువానికి కాలపరిమితి లేదు. మానవుడు తన పాపములను గూర్చి మారుమనస్సుపొంది ఆ గొప్పదినముకొరకు ఆయత్తపడి యుండుటకు ఆయనకు విధేయుడవ్వాలి. రోజులు ఎల్లప్పుడు ఒకేలా గుంటాయి అని అనుకోనకుండా యుంటే మనకు జ్ఞాన దాయకము.

2. ఈ లోకమునుబట్టి మోసపోకుడి. ఈలోకం బాగానే కనబడుతాది. అది కంటికింపుగా యుంటాది. ధనాన్ని మనకు చూపిస్తాది. అనుభవించడానికి సుఖాలున్నాయి. యివి అనేకులకు ఆకర్షణీయంగా ఉంటాయి. వారు ఇట్టి వాటిని వెతుకుతారు. ఈ లోకసంగతులను అన్వేషించేవారు చాల తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని వారెరుగరు. ఈలోకసంగతులు దుఃఖాన్ని, కన్నీటిని, సమస్యలను, బాధలను, రోగాలను, విడిపోయిన గృహాలను, యుద్ధాలను, మరణాన్ని, చివరకు నిత్యనాశనాన్ని కలుగ జేస్తాయి. అపొ. పౌలు ఇట్లు హెచ్చరించాడు: "మోసపోకుడి; దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆపంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంటకోయును, ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును" (గలతీ 6:7, 8). మనం ఈలోకాన్నో, లేక దేవునినో ఎంచుకొను స్వాతంత్ర్యము కలిగి యున్నామని పౌలు చెప్పుచున్నాడు. మనం ఈ లోకసంగతులగు త్రాగుడు, జూదము, దొంగతనము, నరహత్య మొదలగు వాటిని చేసిన యెడల, వాటి ఫలితాలను అనుభవింపక తప్పదు. వాటి పర్యవసానాలను ఇక్కడ ఎదుర్కొనడమేగాక, మనం నిత్యము నాశనము కాగలము. వాటన్నిటిని చేయడం గొప్ప సరదాగా మనకు కనబడ వచ్చునేమోగాని, చివరకు అవి మరణాన్ని తీసుకు వస్తాయి. వాటి పర్యవసానం అనుభవించకుండా దాటిపోతాదని నిన్ను నీవే మోసగించుకోవద్దు. అట్లుగాక మనం దేవునికి లోబడి, మన జీవితాలలో ప్రథమస్థానం ఆయన కిచ్చినట్లయితే, మనంపొందే మేళ్లు

న్నాయి. వాటిలో రక్షణ, మంచిజీవితం, దేవుని ఆశీర్వాదములు, సంతృప్తి, నిత్యజీవ నిరీక్షణ మొదలగునవి ఉన్నాయి. నీతిమంతులకు కలిగే మేళ్ళలో యివి కొన్ని మాత్రమే.

ఇంకా, యోహాను ఇట్లు చెప్పాడు: "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవికావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించి పోవుచున్నవి గాని దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును" (1 యోహాను 2:15-17). "వ్యభిచారిణులారా, ఈ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును" అని యాకోబు చెప్పాడు (యాకోబు 4:4). "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుష సంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు" అని అపొ. పౌలు చెప్పాడు (1 కొరింథీ 6:9, 10). "మోసపోకుడి, దుష్టసాంగత్యము మంచినడవడిని చెరుపును" అని అతడు మరల చెప్పాడు (1కొరింధి 15:33). ఈవచనములన్నిటిని బట్టి ఈలోక సంగతులను జరిగించువాడు ప్రభువు సంఘ సభ్యుడు కానేరడని మనము చూడగలము. ఒకడు ఈసంగతులను జరిగించుచు క్రైస్తవునిగా యుండలేడు. కొందరు యిది సాధ్యమనుకొని ఈలోకముతో అనేక విషయాల్లో స్నేహింతురు. అలాచేసేవారు కొంతకాలానికి పూర్తిగా లోకస్థులై పోతారు. యేసు చెప్పిన ఈమాటలను జ్ఞాపకముంచుకొనాలి: "ఎవ

డును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా ఒకని పక్షముగానుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు" (మత్తయి 6:24).

3 అబద్ధ బోధకులవలన మోసపోకుడి. క్రీస్తు కాలమునాటి ప్రజలు అబద్ధ ప్రవక్తల వలన మోసపోరాదని ఆయన వారిని హెచ్చరించాడు. వారు ఫలించే ఫలములనుబట్టి అబద్ధ బోధకులను మనము గుర్తు పట్టవచ్చునని ఆయన చెప్పాడు (మత్తయి 7:15-20). అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెళ్ళి యున్నారని యోహాను చెప్పాడు (1యోహాను 4:1). ఈలోక సంగతులనుబట్టి అపవాది మనలను మోసగించలేకపోతే, అబద్ధ బోధలనుబట్టి వాడు మనలను పెడత్రోవను పట్టింపజూస్తాడు. ఈ అబద్ధ బోధకులు సంఘము లోపలనుండి వెలుపలనుండి కూడా వస్తారని అపొ. కా. 20:23-31లో పౌలు చెప్పాడు. వెలుపలివారు సంఘసభ్యులుకారు. వారు బలహీనులు క్రొత్తగా క్రైస్తవులైనవారు, తరచు సణగేవారిపై పనిచేస్తారు వారికి వాక్యము అంతగా తెలియదు. గనుక లోకములోనికి ఈడ్చుటకు తప్పక ప్రయత్నిస్తారు. గాని మోసపోవద్దు. వారి ఫలములను చూడు. వారు భేదములను, ఆటంకములను కలుగజేయువారని, క్రీస్తు దాసులుకారని పౌలు రోమా 16:17, 18 లో చెప్పాడు. ప్రభువు చెందని సంఘాల్లో వారున్నారు, మానవ కల్పిత నామములను ధరిస్తారు, దేవుని చిత్తానికి వింతైన విధానంలో ఆరాధన చేస్తారు, ఇంకో సువార్తను ప్రకటిస్తారు.

చివరిగా, దేవుడు మాట్లాడాడు, ఆయన తన చిత్తాన్ని పూర్తిగా మానవునికి బయలుపరచాడు, అదే సత్యమని నేను నీకు తెలియజేయ గోరుచున్నాను (హెబ్రీ 1:1,2; యోహాను 1:17; యోహాను 17:17). ఇంకా నీవాయన చిత్తాన్ని తెలుసుకొని ఆయన

విధేయుడవు కావాలని ఆయన కోరుచున్నాడు (యోహాను 8:32; ప్రక 22:14). ఇంకా చెప్పడానికేముంది? యాకోబు మాటలలో "మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ వాక్యప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి" (యాకోబు1:22).

నామిత్రులారా, దేవుడు మిమ్మును మోసగించడు, ప్రక్క దారిన పట్టించడు. అపవాదియు వాని సహపనివారును మీరు వీలు కలిగిస్తే మిమ్మును మోసగిస్తారు. ఈవిషయంలో ఇప్పుడు అంతిమమాట నీదే. నీవు వినక అపవాదికే లోబడిపోతే, ఒక దినమందు అంతిమ మాట ప్రభువుదే. "అక్రమము చేయువారలారా నాయొద్దనుండి పొండని" ఆయన అప్పుడు చెబుతాడు (మత్త 7:23). మీరు మోసపో వద్దని మిమ్మును బతిమాలుచున్నాము. దేవుని వాక్యాన్ని చదవండి, ధ్యానించండి. ప్రభువు చిత్తాన్ని తెలుసుకొని దానిప్రకారం చేయండి. మరణమువరకు ఆయనకు నమ్మకముగా యుండండి. పరలోకము మీ నిత్య నివాసమౌతాది.

---

## నీ సహోదరుని యెడల బాధ్యత

పరిచయం:—అప్పుడు దేవుడైన యెహోవా, నీ తమ్ముడైన హేబేలు ఎక్కడున్నాడని కయీనును అడుగగా, అతడు నా తమ్మునికి నేను కావలివాడనా, నే నెరుగ ననెను. అప్పుడు దేవుడు నీవు చేసిన పనియేమి? నీ తమ్ముని రక్తము యొక్క స్వరము భూమిలో నుండి నాకు మొరపెట్టుచున్నదని కయీనుకు చెప్పెను (ఆది. 4:9).

తన సహోదరుని గూర్చి చెప్పవలసిన బాధ్యత కయీనుకు ఎంతో వున్నది.

ఆనాడు కయీనుని అడిగిన దేవుడు యుగాంతమందు జీవించుచున్న మనలనుకూడ మన సహోదరుల యెడల బాధ్యతను గూర్చి

అడుగ వచ్చును. కయీను ఏలాగు తప్పించుకొనలేక పోయెనో అలా
మనముకూడా తప్పించుకొనలేము.

ఈ సమాజములో కొన్ని సార్లు మన సహోదరుల యెడల మనమ
బాధ్యత కలిగి యుంటాము. ఉదా :—అబ్రహాము కనానులో నివా
మున్నప్పుడు తన సోదరుడైన లోతు సొదొమలో నివసించుచున్న
ప్పుడు, తమ శత్రువులు వచ్చి లోతును తన ఆస్థి యావత్తును దో
కొనిపోయిరి. ఈ సంఘటన కనానులోవున్న అబ్రహాము విని, త
యింట పెంచబడిన మూడువందల పదునెనమండుగురిని వెంటబె
కొని వెళ్లి శత్రువులను 'దాను' వరకు తరిమి తన ఆస్థి యావత్తు
తీసుకవచ్చి లోతునకు అప్పగించెను (ఆది. 14:14). అబ్రహాము త
సోదరుని యెడల బాధ్యత యెలా చూపించినాడో చూడుడి.

ఆలాగే యోసేపుకూడ ఐగుప్తులో అధికారిగా వున్నప్పుడు
కనానులో క్షామముచేత భాధపడుచున్న తన తండ్రి, సోదరులను
ఐగుప్తునకు తీసుకొనివెళ్లి 'గోషేను' అను మంచి ప్రాంతములో వారి
నివాసము కలుగజేసెను (ఆది.కా. 47:4, 6). చూడుడి యోసే
తన సోదరుల యెడల చూపిన బాధ్యత.

ఐగుప్తు నుండి కనానుకు బయలుదేరిన ఇశ్రాయేలీయులు మా
ములో దేవునికి విరుద్ధముగా పాపము చేసినప్పుడు దేవుడు వారిమీ
కోపగించగా, మోషే వారి పక్షమున దేవుని బ్రతిమాలెను (నిర్గమ
32:31, 32).

ఎవరు నాకు సోదరులని అనుమానించక దేవుని వాక్యము
చదివిన యెడల, యేజాతివారైనను, ఏ దేశమువారైనను అందరు ఒకే
దేవునివలన కలిగినవారమే (మలాకీ 2:10; అపో. 17:26, 23; కీర్త
నలు 13:1).

## పాపములో యున్నవారి యెడల బాధ్యత

నీ సోదరులు ఆపదలో యున్న యెడల నీవు తప్పక సహాయము

చేసెదవుకదా? మరి వారు అంతకంటే భయంకరమైన పాపములో చిక్కుబడి నిత్య నరకానికి వెళ్తూంటే వారి యెడల నీ బాధ్యత? పాపములో వున్నవారు చనిపోయినారని ఎఫెసి 2:1 లో వ్రాయబడి యున్నది. వారు ఒక వేళ భౌతికముగా బ్రతికి యున్నా మనుకొనిన వారు ఆత్మీయముగా చనిపోయినారని ప్రకటన 3:1 లో వ్రాయ బడినది. ఆత్మీయముగా చనిపోయినవారు దేవునికి దూరముగా వున్నా రని యెషయా 59:2, ఆది 3:23, 24 లో వ్రాయబడినది. వీరిని గూర్చి నీకు బాధ్యత యున్నదని దేవుడు హెచ్చరించుచున్నాడు (యెహెజ్కేలు 33:8, 9).

మరికొందరు మేము దేవుని ఆరాధించుచున్నాము, మేము క్రైస్తవులమే అని అనుకొనుచు క్రీస్తుసంఘములోగాక మానవులు స్థాపించిన మతములో యున్న యెడల వారు నిత్య నరకములో నే ఉన్నారు. ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదుగాని అది తుదకు మరణమునకు దారితీయును అని దేవుని వాక్యము హెచ్చ రించుచున్నది (సామెతలు 14:12; 16:25). వీరిని క్రీస్తుసంఘములో చేరునట్లుగా చేయవలసిన బాధ్యత నీకు యెంతో యున్నది (గలతీ 6:2).

తనవారి యెడల బాధ్యత వహించి క్రీస్తు నొద్దకు నడిపించిన కొందరిని గమనించుదాము.

1. అంద్రెయ క్రీస్తుని తెలుసుకొని తన సోదరుడైన సీమోను పేతురును క్రీస్తునొద్దకు నడిపించాడు (యోహాను 1:41).

2. సమరయ స్త్రీ తన పురవాసులందరిని క్రీస్తు నొద్దకు నడిపించి నది (యోహాను 4:28-30).

3. లూదియ క్రీస్తు వాక్యమును విని అంగీకరించి క్రీస్తు వాక్య మును తన యింటికి తీసుకొనివెళ్లి తన కుటుంబ రక్షణకు కారకురా లాయెను (అపో. 16:14-15).

4. పౌలు క్రీస్తునందు విశ్వసించని తనవారి యెడల తన బాధను వ్యక్తము చేస్తున్నాడు (రోమా 9:1; 10:1; I కొరింథీ 9:16, రోమా 1:14, యిర్మియా 20:9).

దేవుడు అందరిని ప్రేమించెను గనుక అందరికొరకు తన కుమారుని బలిగా అర్పించెను (యోహాను 3:16; రోమా 8:32). క్రీస్తు అందరిని ప్రేమించెను గనుకనే, అందరికొరకు చనిపోయెను గనుక అందరిని సోదరులని పిలుచుచున్నారు (హెబ్రీ 2:12; రోమా 8:29). మనము ఒకరి భారము ఒకరు భరించవలెనని గలతీ 6:2 లో వ్రాయబడి యున్నది. సోదరుని భారము భరించువాడు జ్ఞానము గలవాడు. మరి నీ సోదరుడు పాపములో యున్నయెడల నీవు బాధ్యత వహించి పాపము నుండి విడుదల నొందునట్లు వానికి దేవుని వాక్యము బోధించుము. వారిని క్రీస్తుసంఘములో చేర్చి రక్షింపబడునట్లుగా చేయవలసిన బాధ్యత నీకు వున్నదని తెలిసికొనుము.

—యు. ఇశ్రాయేలు, రాచపూడి.

---

## మేమెందుకు ప్రత్యేకింపబడి యున్నాము ?
### *( Why are we different ? )*

మేము ప్రత్యేకింప బడినవారము అనగా అన్ని మతశాఖలకన్న క్రీస్తుసంఘం ఒక ప్రత్యేకత కలిగియున్నదని నా అర్థం. మేమిలా ప్రత్యేకముగా యుండుటకు కారణము అనేకమంది అనేక రకములుగా ఊహించెదరు. మేము మోషేద్వారా యివ్వబడిన పాత నిబంధన గ్రంథమును అంగీకరించమనియు, మరికొందరు మతశాఖల వారితో మేము సాంగత్యము చేయమనియు, అనుకొందురు కాని మేమిలా యుండుటకు కారణము (Denomination) మతశాఖలవారి యెడల మాకున్న అయిష్టతను చూపెట్టుటకా ? లేక ప్రత్యేక గుర్తింపుకొరకా

కాదు, కానేకాదు. మేమిలా ప్రత్యేకముగా వుండుటకు కారణము బైబిలు, క్రీస్తుద్వారా యివ్వబడిన క్రొత్త నిబంధన. ఇతరులు వారి వారి విషప్పులను, పాదిరులను, మరియు మతాధికారులను సంతోష పెట్టు ప్రయత్నములో యుండగా మేము దేవుని మాత్రము సంతోష పెట్టు ప్రయత్నములో వున్నాము. వారు మతాధికారులు కల్పించిన సిద్ధాంతములను అనుసరించుచుండగా మేము దేవునిద్వారా యివ్వబడిన బైబిలు బోధించు సిద్ధాంతములను అనుసరించు ప్రయత్నములో వున్నాము. వారు వారి పారంపర్యాచార పద్ధతులను అనుసరించుచుండగా మేము క్రీస్తును ఆయనద్వారా యివ్వబడిన క్రొత్త నిబంధనను మాత్రము అనుసరించు ప్రయత్నములో వున్నాము. మేము ప్రత్యేకముగా యుండుటకు కారణములు కొంత వరకు తెలిపి యున్నాను.

"పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు, ఈ దినముల అంతమందు కుమారునిద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయనద్వారా ప్రపంచములను నియమించెను" (హెబ్రీ 1:1, 2).

పాత నిబంధనలోని 39 పుస్తకములు, క్రొత్త నిబంధనలోని 27 పుస్తకములు వెరసి 66 పుస్తకములు బైబిలు రూపముగా మనకు అందివ్వబడినది. పాత నిబంధన చట్టము క్రీస్తుకు పూర్వము, దేవుడు మోషేద్వారా తన ప్రజలైన ఇశ్రాయేలు జనాంగమునకు యిచ్చి యున్నాడు. మరియు ఆ చట్టమును ఉల్లంఘించిన వారిని దేవుడు శిక్షించి యున్నాడు. అదేలాగున తన ప్రియకుమారుడైన యేసు క్రీస్తు చనిపోయి, పునరుత్థానము పొందిన తర్వాత దేవుడు తన కుమారునిద్వారా క్రొత్త నిబంధన చట్టమును మనకు అనుగ్రహించెను. కాబట్టి మనము దానిని గైకొని అనుసరించవలెనని ఆయన చిత్తము.

"ఎవడైనను నామాటలు వినియు వాటిని గైకొనకుండిన యెడల నే
నతనికి తీర్పు తీర్చను; నేను లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు గాని
లోకమును రక్షించుటకే వచ్చితిని. నన్ను నిరాకరించి నా మాటలను
అంగీకరింపని వానికి, తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన
మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను
12:47, 48).

కాబట్టి దేవుడు క్రీస్తుద్వారా మన కివ్వబడిన క్రొత్త నిబంధన
చట్టమును మనము అనుసరింపకుండిన యెడల దేవుడు మనలనుకూడా
శిక్షించగలడని మేము నమ్మెదము.

క్రొత్త నిబంధన బోధించు ఒకే సువార్తను (గలతీ 1:6, 9),
అదేదనగా క్రీస్తు సువార్త, క్రీస్తు మరణము, సమాధి మరియు పున
రుత్థానమును (1 కొరింథీ 15 : 1-4) మేము నమ్మెదము. ఒకడు
రక్షింప బడవలెనన్న సువార్తకు లోబడాలి (2 థెస్స 1 : 7, 9).
మారుమనస్సు పొంది క్రీస్తును ధరించిన ఒకడు "క్రీస్తు యేసులోనికి
బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తి
స్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు
మృతులలో నుండి యేలాగు లేపబడెనో అలాగే మనమును నూతన
జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన
మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి"
(రోమా 6:3, 4). ఈ విధంగా సువార్తకు లోబడినవారందరిని క్రీస్తు
తన సంఘమునందు చేర్చుకొనును (అపొ. 2:38; 2:47). బైబిలు
నందు ఒకే ఒక సంఘముగలదు (మత్తయి 16:18). అది క్రీస్తు
సంఘము (ఎఫెసీ 1:22, 23; ఎఫెసీ 4:4). సంఘము క్రీస్తు యొక్క
శరీరము. ఆయన దానికి శిరస్సు (కొలస్స 1:18, 24). అటువలె, మీరు
క్రీస్తుయొక్క శరీరమై యుండి వేరువేరుగా అవయవములై యున్నారు
(1 కొరింథీ 12:27) అని అపొస్తలుడైన పౌలు ప్రేరణ ద్వారా

వేరువేరు స్థానిక సంఘములకు వందనములు చెప్పుచూ వ్రాసి యున్నాడు (రోమా 16:16). ఆ సంఘసభ్యులందరు ఒకే ఒక నామము ద్వారా క్రైస్తవులు అని పిలువబడిరి (అపొ. 11:26, 1 పేతురు 4:16). మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామమునసే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో యివ్వబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము (అపొ. 4:12). మరియు క్రీస్తు ఒక్కడే బోధకుడనియు, గురువనియు మేము నమ్మె దము. "భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరు పెట్టవద్దు" ఒక్కడే మీతండ్రి. ఆయన పరలోకమందున్నాడు (మత్తై 23:9, కీర్తన 111:9). దీనినిబట్టి పాద్రి, ఫాదర్, రెవరెండ్, అను పేర్లు మానవులకు వాడరాదను బోధను మేము నమ్మెదము. మరియు మేము ప్రతి వారములో మొదటి రోజైన ఆదివారమున (అపొ. 20:7) కూడుకొని రొట్టె విరుచుటయందు పాలు పొందె దము. మరియు మేము (సంఘము) కూడిన ప్రతిసారి కాకుండ ఆది వారమున ఆరాధనకు కూడినప్పుడు మాత్రము చందాను పోగుచేయు బోధను కలిగియున్నాము (1 కొరింథీ 16 : 1, 2). మరియు మేము ఆదివారమున ఆరాధనకు కూడినప్పుడు ఆరాధనలో గానసంగీ తమేగాని వాయిద్య సంగీతమును పాటించము (కొలస్స 3:16; ఎఫెసీ 5:19) మరియు మేము క్రిస్మస్, ఈస్టరు, గుడ్ ఫ్రైడే మొదలగు సమ యములందు ప్రత్యేక ఆరాధనలు జరుపము. వాక్యమునందు లేని విషయములు మేము ఆచరించము.

పాత నిబంధన కాలమున నోవహు నిర్మించిన ఓడద్వారా జల ప్రళయము నుండి రక్షించిన విధమున (మత్తై 15:13; 24:37-39; 1 పేతురు 3:21), దేవుని ప్రజలంతా ఆయన నిర్మించుకున్న సంఘ మందు (మత్తై 16:18; రోమా 16:16) సభ్యులుగా చేరినవార నంద రిని రక్షించుననను బోధను నమ్మెదము.

ఒక విషయమును బైబిలు నొక్కి చెప్పుచున్న యెడల మేము కూడా ఆవిషయమును భావించుటకు ప్రాముఖ్యత నిచ్చెదము. ఏ విషయమును బైబిలు బోధించుటలేదో దానిని మేము బోధించము.

ఎక్కువమందిలో బాగా ప్రబలిపోయి యున్న ఒక మందను మేము గుడ్డిగా అనుసరించక (మత్త 7:13, 14), పాత నిబంధనలోని ఎలీషా ప్రవక్త ఏ విధముగా దేవుని చిత్తముకొరకు నిలబడియున్నాడో అదే విధముగా మమ్ములను అడిగిన ప్రతివారికి మేము దేవునిద్వారా ప్రత్యేకింపబడిన విధమును ఈ విధముగా చెప్పెదము: "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్ములను పిలిచినవాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు" (1 పేతురు 2:9).

—సన్నీ డేవిడ్, న్యూఢిల్లీ.

---

## విమోచన మార్గము

"ఏల యనగా పాపమువలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" (రోమా 6:23).

"స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను" (1 తిమోతి 2:14)

సాతానువలన మోసపరచబడిన ఆదాము, హవ్వలు దేవుని ఆజ్ఞను అతిక్రమించి పాపులై మరణించిరి. ఈ అపరాధమే వారు చచ్చుటకు కారణ మాయెను (అనగా దేవుని నుండి ఎడబాటు కలిగెను). ఆదాము, హవ్వ దేవుని సహవాసమును కోల్పోయిరి.

"పాపముచేయు ప్రతివాడును ఆజ్ఞ అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహాను 3:4).

సర్వ మానవాళి పాపాత్ములగుటకు ముఖ్య కారణము ఏమనగా? వారు "సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి, సేవించిరి" (రోమా 1:25).

లోక నివాసులందరు పాపులైన కారణమున "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).

"అంతట యేసు బిగ్గరగా యిట్లనెను. నాయందు విశ్వాసముంచువాడు నాయందు కాదు నన్ను పంపినవానియందే విశ్వాస ముంచుచున్నాడు" (యోహాను 12:44).

"నేను లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు. గాని లోకమును రక్షించుటకే వచ్చితిని" (యోహాను 12:47).

"అయితే దేవుడు తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు. ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే, క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తమువలన యిప్పుడు నీతిమంతులముగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయనద్వారా ఉగ్రత నుండి రక్షించబడుదుము" (రోమా 5:8).

ప్రియ చదువరి :

సమస్తమైన పాపములనుండి రక్షణ పొందుటకు యిప్పుడే నీవు దేవుని సహవాసమును కోరుచున్న యెడల క్రీస్తు సిలువ, మరణము, సమాధి, పునరుత్థానములను నమ్మి మారుమనస్సుపొంది, సువార్తకు విధేయుడవై బాప్తిస్మమును పొందిన యెడల నీ పాపములకు విమోచన కలుగును. రక్షకుడైన క్రీస్తు సంఘమునకు చేర్చబడుదువు. మీ ప్రాంతములలో నున్న క్రీస్తు సంఘములను దర్శించండి.

—R. సమూయేలు, అమలాపురం.

# "విధేయత గొప్పది"

(1 సమూయేలు 15:15-23)

"బలులు అర్పించుటకంటె మాట వినుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు
అర్పించుటకంటె దేవుని ఆజ్ఞ గైకొనుటయు శ్రేష్ఠము."

రాజైన సౌలు దేవుని ఆజ్ఞను మీరినప్పుడు, శపితములైన
గొర్రెలను, ఎడ్లను తీసికొని వచ్చారని జనాన్ని నిందించాడు. కా
వారి అవిధేయతకు అతనే బాధ్యుడు. ఆ జంతువులు యెహోవా
బలి ఇవ్వటానికి తెచ్చాము అని అతను చెప్పినప్పుడు, ఆగొర్రెల అ
పులు అతని అవిధేయతను చాటాయి. దేవుడు స్పష్టంగా ఆజ్ఞ
యిచ్చాడు. దేవుడు సమూయేలు ప్రవక్తద్వారా రాజైన సౌలుతో
"నీవు పోయి కనికరింపక అమాలేకీయులను ... వారికి కలిగినదంతయు
నిర్మూలము చేయుము" అని చెప్పాడు (1 సమూ 15:3). అమాలే
కీయుల పాపం ఎంతో గొప్పది గనుక యెహోవా వారిని నిర్మూల
చేయమని చెప్పాడు, అలాంటి దుష్టజాతిని నిర్మూలం చేసే పని
సౌలుకు అప్పజెప్పాడు. కేవలం ఒకే ఒక్క "సంపూర్ణ విధేయత"ను
ఆయన కోరాడు.

యుద్ధానంతరం ఒక కెప్టెన్ ఆరోజు విశేషాలను గురించి అధి
కారులతో మాట్లాడుతున్నాడు. ఏ సైనికుడు అందరికంటే బాగా
యుద్ధం చేశాడు! అని వారి నడిగాడు. కొంతమంది మహాధైర్య
ముతో పోరాడిన ఒక వ్యక్తిగురించి చెప్పారు. కొందరు మొదటి
వరుసలో నిలబడి పోరాడిన మరొక వ్యక్తినిగురించి చెప్పారు. కాని
మీరంతా పొరబడ్డారు. ఈరోజు బాగా యుద్ధంచేసిన వ్యక్తి ఒక
డున్నాడు. అతను శత్రువును చంపటానికి కత్తి ఎత్తారు. కాని యుద్ధ
విరమణధ్వని వినగానే శత్రువును నరకకుండానే తన కత్తి దించేశాడు.
అంత శ్రద్ధతో జనరల్ గారి ఆజ్ఞను పాటించిన ఆవ్యక్తియే ఈ దినపు
గొప్ప సైనికుడు అని కెప్టెన్ చెప్పాడు.

ఆజ్ఞలు పాటించకుండా బలులు అర్పించటం వెక్కిరింపు. సౌలు కైనా మనకైనా అంతే, తాను కోరిన ప్రతిదీ చేయవలసిందేనని దేవుడు కోరుతున్నాడు. "పూర్తి విధేయత" మాత్రమే మనం ఈనాడు దేవునికి ఇవ్వగలిగిన మంచి అర్పణ.

ఆయన తియ్యని సహవాసంలో ఆయన పాదాలు చెంత మనం కూర్చుంటాం, ఆయన ప్రక్కనే దారిన మనం నడుస్తాం, ఆయన చెప్పింది చేస్తాం, ఆయన ఎక్కడికి పంపితే అక్కడికి పోతాం, భయపడం, నమ్మి విధేయులవుతాం.

దేవుడు విజయాన్ని గాని లాభాన్ని గాని కోరటంలేదు. కేవలం విధేయతనే కోరుతున్నాడు.

—N. రహంతుల్లా, నెల్లూరు.

---

## జ్ఞానియైనవాడెవరు?

(యాకోబు 3:13)

వెండి సంపాదించుటకంటె జ్ఞానము సంపాదించుట మేలు. అపరంజి సంపాదించుటకంటే జ్ఞాన లాభము నొందుట మేలు (సామెతలు 3:14).

జ్ఞానమును సంపాదించుటను గూర్చిన ఆశ ఆదాము, హవ్వలతో ప్రారంభమైనది. దేవుడు నిషేధించిన ఫలమును తినుట (ఆదికాండము 3:4-6). విద్యను సంపాదించవలెననెడి ఆశ ఈ దినములలో అధికంగా యుంది. విద్యకును, జ్ఞానమునకును చాల వ్యత్యాస మున్నది. విద్యావంతులందరు జ్ఞానులు కారు.

జ్ఞానము రెండు రకాలుగ యుంది. అవి 1. నిజమైన జ్ఞానము. 2. భూ సంబంధమైన జ్ఞానము.

1. నిజమైన జ్ఞానము : పై నుండి వచ్చు జ్ఞానము. మొట్ట మొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగ లోబడునది, కనికరముతోను, మంచి ఫలములతోను నిండుకొన్నది, పక్షపాతమైనను, వేషధారణమైనను లేనిదియునై యున్నది (యాకోబు 3:17).

2. భూసంబంధమైన జ్ఞానము : యాకోబు 3:15.

ఈ జ్ఞానము పై నుండి దిగివచ్చునది గాక భూసంభంధమైనదియు, ప్రకృతి సంబంధమైనదియు, దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది. నిజమైన జ్ఞాన వివేకములు కలిగిన వారిని గూర్చి పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడిన కొన్ని విషయాలు :

(i) సత్ప్రవర్తన గలవాడు జ్ఞాని (యాకోబు 3:13).

(ii) తల్లిదండ్రులను గౌరవించువాడు జ్ఞాని (సామె 13:1, 15:5, ఎఫెసీ 6:1).

(iii) ఆలోచనను అంగీకరించువాడు జ్ఞాని (సామె 12:15).

(iv) తన పెదవులను మూసికొనువాడు బుద్ధిమంతుడు (సామె 10:19, 17:28).

(v) కీడుకు భయపడి దానినుండి తొలగిపోవువాడు జ్ఞానము గలవాడు (సామె 14:16).

(vi) యెహోవా యందు భయభక్తులు గలవాడు జ్ఞాని (సామె 9:10),

(vii) యేసుప్రభువు మాటలు విని వాటికి లోబడువాడు జ్ఞాని (మత్తయి 7:24).

ఇది యంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థ మిదే. దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుండవలెను. మానవకోటికి ఇదియే విధి యని జ్ఞానియైన సొలొమోను ప్రకటించెను (ప్రసంగి 12:13).

కనుక ప్రభువు చెప్పిన మాటలు విని, ఆయన ఆజ్ఞలకు లోబడి బుద్ధిమంతులవలె జీవించుదము.

—జెస్సీ జేసన్, కాకినాడ.

---

## "కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును"

ఈ ప్రవచనము క్రీస్తు పుట్టుకకు సుమారు 700 సంవత్సరములకు పూర్వము వ్రాయబడెను. ప్రవక్తయైన యెషయా వ్రాసిన గ్రంథము 7వ అధ్యాయము 14వ వచనములో ఈ ప్రవచనము కనబడుచున్నది. యూదా మత గ్రంథమైన ధర్మశాస్త్రమునందును ప్రవక్తల గ్రంథములలోను సుమారు 300 ప్రవచనములు యేసుక్రీస్తు జననము, జీవితము, మరణము, పునరుత్థానములను గూర్చి వ్రాయబడెను.

క్రీస్తుకు ముందు పాతనిబంధన వ్రాయబడెనని చరిత్ర తెలిసినవారందరు ఒప్పుకొందురు. ఇది నిర్వివాదాంశము. మత్తయి సువార్తలో వ్రాయబడిన వంశావళిని జాగ్రత్తగా పరిశీలించిన ఆదాము మొదలుకొని క్రీస్తువరకు చక్కని క్రమము కనబడుచున్నది.

"కన్యక గర్భవతి యగుట"ను గూర్చి నేడు కొందరు చేయు విమర్శలు మనకు వినబడుచున్నవి. "నేడు ఒక స్త్రీ గర్భవతియై నేను దేవుని మూలముగ పరిశుద్ధాత్మద్వారా గర్భవతి నైతినని చెప్పిన యెడల మీరు నమ్మగలరా?" అను ఈ ప్రశ్న ఒక క్రైస్తవుని అడిగిన యెడల "నేను నమ్మనని" ఖచ్చితముగ జవాబు చెప్పును. కాని విమర్శకులు ఈ ప్రశ్న వేసి క్రైస్తవ్యమును విమర్శింప గోరుచున్నారు.

క్రైస్తవులందరు విశ్వసించు గొప్ప విషయమేమనగా, కన్య మరియ గర్భమున పరిశుద్ధాత్మద్వారా క్రీస్తు పుట్టెనను విషయము. క్రీస్తు పుట్టకపూర్వమే ఈ మహాకార్యము జరుగునని యెషయా ప్రవక్త చెప్పిన మాట యొక్క ఫలితమే క్రీస్తు పుట్టుక.

క్రీస్తు బెత్లెహేములో జన్మించునని మీకా ప్రవక్త వ్రాసెను (మీకా 5:2). ఆయన దావీదు తండ్రియైన యెష్షయి వంశమున పుట్టునని యెషయా వ్రాసెను (యెష 11:1). క్రీస్తు పూర్వము ప్రవక్తలు ఏది వ్రాసిరో అదే జరిగెను. యేసుక్రీస్తు సువార్త బోధ గూర్చి ముందుగా వ్రాయబడెను (యెష 61:1-2). క్రీస్తు తన శిష్యులలో ఒకనిద్వారా అప్పగింపబడునని ముందుగా వ్రాయబడెను (కీర్త 41:9). ఆయన ముప్పది వెండి నాణెములకు అమ్మబడునని ముందు వ్రాయబడెను (జెకర్యా 17:12-13). క్రీస్తు మరణమును గూర్చి ప్రవచింపబడెను (యెష 53:9). ఆయన పునరుత్థానమును గూర్చి ముందుగా వ్రాయబడెను (కీర్త 16:10). యింకను అనేక ప్రవచనములు క్రీస్తును గూర్చి వ్రాయబడెను.

'సత్యవాక్కు' మాసపత్రికలో క్రీస్తు పునరుత్థానమును గూర్చి చక్కని సీరియల్ వ్యాసములు ప్రచురించబడెను. ఆయన శరీరము సమాధినుండి శత్రువులుగాని, మిత్రులుగాని దొంగిలించలేదను విషయము ఋజువుచేయ బడెను. దేవుడాయనను మృతులలో నుండి లేపెను (గలతి 1:1). చనిపోయి తిరిగి లేచిన క్రీస్తు ప్రభువు కన్య గర్భమున జన్మించుట అసాధ్యమా? పునరుత్థానముపై లేని విమర్శ ఆయన జననముపై విమర్శకులు చేయుట విచారకరము.

—E. K. V. ప్రసాదరావు, చయ్యే

---

## నేను దేవుని ప్రేమించుచుచున్నానా?

### *( Do I Love God? )*

మేము దేవుని ప్రేమించుచున్నామని అనేకులు భావిస్తా విశ్వాస భ్రష్టులైనవారు కూడా దేవుని యెడల వారికి కొద్దో గొప్ప ప్రేమ యున్నదని తలుస్తారు. తనను తాను మోసగించు కొను

మానవునికి పరిపాటే (మత్త 7 : 21-23). దేవుని యెడల మన కున్న భక్తిని కొలిచే కొన్ని నమ్మదగిన పరిమాణా లున్నాయి. ఈదిగువ వాటిని గమనించుము :

లేఖనముల యెడల మనకున్న ప్రేమ దేవుని యెడల యున్న ప్రేమకు కొలమాన మౌతాది : 1 యోహాను 2:3-5 లో ఇట్లున్నది: "మరియు మన మాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయ నను ఎరిగి యున్నామని తెలిసికొందుము. ఆయనను ఎరిగి యున్నా నని చెప్పుకొనుచు ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యము లేదు. ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణ మాయెను." దేవుని ప్రేమిస్తున్నామని భావించేవారిలో అనేకులకు లేఖనములు నేర్చుకొనడానికి, దేవుని ఆజ్ఞ లకు లోబడడానికి ఆసక్తి యేమీ వుండదు. వాస్తవంగా, దేవుని ప్రేమిస్తున్నామని అనుకొనేవారిలో అనేకులు బైబిలు చెప్పేదాన్ని అసహ్యించుకొంటారు. ఇంతకన్నా మోసకరం మరొకటి లేదు. నీవు బైబిలును ప్రేమింపకపోతే, దేవుని ప్రేమింపవు.

మనం సంఘారాధనలకు హాజరయ్యేదాన్ని బట్టి దేవుని యెడల మన కున్న ప్రేమను ఆయన కొలుస్తాడు : సంఘము దేవునిగృహమై యున్నది (1 తిమో 3 : 15). దేవుని ఆలయాన్ని ప్రేమింపనివారు దేవుని ప్రేమింపరు. వారు ఈ లోకాన్ని ప్రేమింతురు!! సంఘా రాధనలకు హాజరుకాని వారు దేవుని ఉగ్రతకు పాత్రులౌతారని హెబ్రీ 10:25-31 లో వ్రాయబడి యున్నది. మనము సంఘారాధనలకు హాజరు కానప్పుడు క్రీస్తును, పరిశుద్ధాత్మను కించపరచు చున్నామని ఈ లేఖనభాగము చెప్పుచున్నది. దేవుని ప్రేమిస్తున్నామని చెప్పు కొనుచు ఆరాధన కూటములకు హాజరుకాని వారనేకులున్నారు. ఇది తీవ్రమైన ఆత్మవంచన. ఈలోకాశలనుబట్టి సంఘం ఎల్లప్పుడు నిర్లక్ష్యం చేయబడుతుంది. దేవుని పనికిగాక ఈ లోకసంగతులకు తమ ధనాన్ని

వెచ్చించేవారు దేవుని ప్రేమిస్తున్నామని అనుకోకూడదు. అనేకులకు ఈలోక మిత్రులు, సంగతులకంటే సంఘారాధనలకు హాజరవ్వడం అంత ముఖ్యం కాదు. ఒండొరులతో సహవాసం కలిగి దేవుని ఆరాధించే పరిశుద్ధులే సంఘం. సంఘారాధనలకు హాజరగుచు మాత్రమే గాక, మన ధనం మన తలాంతుల నిచ్చుటద్వారాకూడ సంఘ పని మనం నిలబెట్టాలి. ఈ విషయంలో మనం యేమీ ఆత్మవంచన చేసుకో నక్కరలేదు.

మనుష్యులను ప్రేమించు నప్పుడు దేవుని యెడల మనకున్న ప్రేమను వ్యక్త పరచుదుము: దేవుని ప్రేమిస్తున్నాం అని అను కొనేవారిలో చాలమంది తమ పొరుగువాని యెడల అసభ్యకరంగా ప్రవర్తిస్తారు. దేవుడు మానవుని తన స్వరూపమందు చేసాడు (ఆది కాండము 1:26_27). మానవుల యెడల సహృద్భావము, గౌరవము మనం కలిగి యుండాలి. లేనియెడల మన మాయనను ప్రేమించుట లేదని దేవుడు ఎరుగును. అనేకులు పరుల యెడల అసహ్యంగా ప్రవర్తిస్తారు. ఈ వేషధారణను గూర్చి యాకోబు ఇట్లనుచున్నాడు: "నాలుకతో తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికగా పుట్టిన మనుష్యులను శపింతుము" (యాకో 3 : 9). ఈ విషయంలో పరిసయ్యులు ప్రఖ్యాతిగాంచినవారే. వారు దేవుని ప్రేమిస్తున్నాం అని నటించేవారుగాని మనుష్యుల యెడల అసహ్యంగా ప్రవర్తించే వారు. "ఎవడైనను - నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించువాడు తన సహోదరునికూడ ప్రేమింపవలెనను ఆజ్ఞను మన మాయనవలన పొంది యున్నాము" (1 యోహాను 4:20, 21). ప్రయత్నించిన యెడల మనం మనుష్యులను ప్రేమించడం, గౌరవించడం నేర్చుకోగలము. ఇది దేవుని ప్రేమించడానికి మనలను నడిపించును.

నీతిని ప్రేమించుట దేవుని యెడల ఉన్న ప్రేమను నిరూపించును : అపవాది దుర్నీతికి తండ్రిగనుక దుర్నీతిని ప్రేమించువారు అపవాది పిల్లలగుదురు. అయితే నీతిని ప్రేమించువారు దేవుని ప్రేమించుదురు. 1 యోహాను 3:9, 10 ఇట్లు చెప్పుచున్నది : దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు. దీనినిబట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు". ఈ లేఖన భాగము ఇంత విపులంగా యుంటే, అవినీతిపరులైన అనేకులు తాము దేవుని ప్రేమించుచున్నా మని తలంతురు. అవినీతిపరులు, అవిశ్వాసులు, విశ్వాసభ్రష్టులు మొదలైనవారు తాము దేవుని ప్రేమించుచున్నామని తలంచకూడదు. వారు తమ పాపములను గూర్చి మారుమనస్సు పొందినయెడల క్షమింపబడుదురు. అయితే పాపమును జరిగించుచు యుండువారు తాము అపవాది పిల్లలమని నిరూపింతురు.

క్రీస్తును నిరాకరించు వారు దేవుని ప్రేమింపరు : నిర్దేవులు క్రీస్తును ఆయన బోధను నిరాకరిస్తు దేవుని ప్రేమించుచున్నామని చెప్పుచుందురు. "యేసు, క్రీస్తు కాడని చెప్పువాడు తప్ప ఎవడబద్ధికుడు? తండ్రిని కుమారుని ఒప్పుకొనని వీడే క్రీస్తు విరోధి. కుమారుని ఒప్పుకొనని ప్రతివాడును తండ్రిని అంగీకరించువాడు కాడు; కుమారుని ఒప్పుకొనువాడు తండ్రిని అంగీకరించువాడు" అని 1 యోహాను 2:22, 23 లో చక్కగా చెప్పబడి యున్నది. మనము కుమారుని ప్రేమింపకుండా తండ్రిని ప్రేమించలేము.

బాప్తిస్మము పొందుటవలన దేవుని ప్రేమించు చున్నామని మనము నిరూపింతుము : యోహాను యిచ్చిన బాప్తిస్మమును నిరాకరించినవారు యోహానును కాదుగాని దేవునినే నిరాకరించారు ! దేవుని

ప్రేమించుచున్నామని చెప్పుకొనే కొందరు బాప్తిస్మమును హేళన చేయుదురు. బాప్తిస్మము పొందుడి యను క్రీస్తు ఆజ్ఞను నిరాకరించుట నిజానికి క్రీస్తును, దేవునికూడా నిరాకరించుటే యని వారు గ్రహించాలి. లూకా 7:29, 30 లో ఇట్లు వ్రాయబడి యున్నది : "ప్రజలందరును సుంకరులును యోహాను బోధవిని అతడిచ్చిన బాప్తిస్మము పొందినవారై దేవుడు న్యాయవంతుడని యొప్పుకొనిరి గాని, పరిసయ్యులును ధర్మశాస్త్రోపదేశకులును అతనిచేత బాప్తిస్మము పొందక, తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరి". ఈ వేషధారులను నాశనముచేసినట్టి తెలివితక్కువైన పొరబాటును నీవు చేయవద్దు దేవుని ఆజ్ఞలకు లోబడుము. — విలియం రీవ్స్.

---

## "సత్యాన్నే చెప్పు!"

### *( Give me the Truth )*

నీవు నా మిత్రుడవైతే, నా ఆత్మను గూర్చి చింతించువాడవైతే, నాకు సత్యాన్నే చెప్పు! నన్ను పొగడవద్దు. నా దుర్గుణాలను గూర్చి మౌనంగా యుంటూ నా సద్గుణాలను వర్ణించవద్దు. సత్యం చెబితే నేను బాధపడతానని నీవు భయపడవద్దు. నా రక్షణావసరత కంటే మన మిత్రవాత్సల్యతను, స్నేహాన్ని ఎక్కువ విలువైనదిగా ఎంచవద్దు. నా పాపములను చూచి చూడనట్టుగా యుంటే నీవు నాకు సహాయం చేయుచున్నానని అనుకోవద్దు. నా పాపములనుగూర్చి నీవు కళ్ళు మూసుకొంటే నా యెడల ప్రేమ చూపుచున్నానని తలంచవద్దు. నేనెలాగు ప్రతిస్పందించినా, నీవు చెప్పిన తరువాత నీ యెడల నా మన స్తత్వమెట్లున్నా సరే, నాకు సత్యాన్నే చెప్పు!

ఏలయనగా సత్యము, సత్యము మాత్రమే పాపపు సంకెళ్ళ నుండి మానవులను విడుదల చేస్తుంది, నీతి మార్గములో నన్ను బల

పరుస్తుంది, పరలోకానందంలో నన్ను నడిపిస్తుంది. నేను తొట్రిల్లుచున్నా, బలహీనుడనైనా, నలివెచ్చగా యున్నా, ఉదాసీనతలో యున్నా, నిర్లక్ష్యపరుడనైనా; నేను అతిక్రమమునకు లోబడిపోయినా, ఈ లోక భోగాలకు ఆకర్షింపబడినా, నేను నా మొదటి ప్రేమను కోల్పోయినా, అసత్యమువలన ఈడ్చుకొని పోబడినా లేదా నేను ఇవేమీ చేయక పోయినను దేవుని జ్ఞానములో పెరుగవలసిన అవసరత యున్నా, ఉపదేశింపబడుట నాకు అవసరమై యున్నా, నాకు దయచేసి సత్యాన్నే చెప్పు!!

—బిల్ క్రూస్.

---

## అనుదిన జీవితంలో ప్రార్ధన

విశ్వాసంతో కూడిన ప్రార్థనను దేవుడు ఆలకించును
దేవుడు ప్రార్థించేవారికోసం వెదుకుచున్నాడు
పట్టుదలతో కూడిన ప్రార్థనకు దేవుడు జవాబిచ్చును
భారంతో కూడిన ప్రార్థన యెహోవా కోరుచున్నాడు
పశ్చాత్తాపం మార్గాన్ని సుగమం చేస్తుంది
అన్ని పరిస్థితులలో తన్ను ప్రార్థించవలెనని దేవుడు కోరుచున్నాడు
దేవుడు ఆడిన మాట తప్పేవాడు కాడు
దేవుడు పశ్చాత్తాపముకొరకు కనిపెట్టును
దేవుడు నిస్సందేహ ప్రార్థనలను వింటాడు
చిన్నవానివంటి ప్రార్ధన దేవుడు ఆలకిస్తాడు
చిన్నవారి ప్రార్ధన దేవుడు ఆలకిస్తాడు
అత్యవసరాలలో దేవుడు తనను తాను మహిమపరచుకొనును
దేవుడు పశ్చాత్తాపమును నూతన సమర్పణను కోరుచున్నాడు
దేవుడు తీవ్రమైన హృదయపూర్వక ప్రార్ధనను ఎదురుచూస్తున్నాడు

ఆయనమీద ఆధారపడటం దేవునికిష్టము
మనం పూర్తిగా దేవునిమాట నమ్మాలని ఆయన కోరిక
బీదలప్రార్థన దేవుడాలకించును
ఆయన చిత్తానుసారమైన ప్రార్థనకు దేవుడు జవాబిచ్చును
ప్రేమ ఒక మార్గాన్ని కనుగొనును
సంపూర్ణ విశ్వాసంకొరకై దేవుడు కనిపెట్టును
ఆఖరి క్షణమందు దేవుడు కార్యము చేయును
దేవునికి అసాధ్యమైనది ఏదియు లేదు.

—B.V.V. సత్యనారాయణ (స్టే
మల్లయ్య అగ్రహారం, కాకినా

Regd. No. H/KD—45/KD.H.O.

*From*
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

To
..............................
..............................
..............................
..............................